అడల్ట్స్ ఓన్లీ!

# కలల రాణి

యస్వీ కృష్ణ

'కాకినాడ వెళ్ళవలసిన గౌతమి ఎక్స్‌ప్రెస్ ఒకటవ నెంబర్ ప్లాట్‌ఫారం నుండి బయలుదేరుటకు సిద్ధముగా వున్నది.'


నేను స్టేషన్‌లోకి వస్తుండగా స్పీకర్‌లోంచి అనౌన్సర్ గొంతు వినిపించింది. గబగబా ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ దగ్గరకెళ్లి రిజర్వేషన్ చార్టులో నా పేరూ, నెంబరూ చూసుకుని ఎక్కాను.

డబుల్ బెర్త్ కూపే అది.

డోర్ మూసి వుంది. దాన్ని పక్కకునెట్టి లోపలికి అడుగుపెట్టబోతూ ఆగిపోయాను. ఎదురుగా బెర్త్‌పై సూట్‌కేస్‌తోపాటు ఓ హేండ్‌బేగూ, కర్చీఫ్, అద్దం, దువ్వెన, హెయిర్‌పిన్నులూ, పౌడర్ డబ్బా...మొదలైన సరంజామా కనిపించింది. నాకు డౌటొచ్చి జేబులోంచి టిక్కెట్ తీసి ఒకసారి నా నెంబర్ చెక్ చేసుకున్నాను.

కరెక్టే...నా బెర్త్ ఇందులోనే రిజర్వు చేయబడింది.

కానీ...ఇక్కడి వాతావరణం చూస్తోంటే ఇందులో నాతోపాటు ఓ స్త్రీ కూడా ప్రయాణించబోతున్నట్లుగా వుంది. అయినా 'ఇద్దరికి మాత్రమే సెపరేట్‌గా వుండే ఈ డబుల్ బెర్త్ కూపేలో అపరిచితులైన ఒక స్త్రీనీ, పురుషుణ్ణీ ఎలా అలాట్ చేశారబ్బా ఈ రైల్వేవాళ్లు!' అనుకున్నాడు.



ట్రైన్ బయలుదేరింది. ఆమె టాయ్‌లెట్‌కి వెళ్లిందనుకుంటాను. ఇంకా రాలేదు.

నా బ్రీఫ్‌కేస్ పక్కనపెట్టి కూర్చున్నాను. షూస్ విప్పి బెర్త్ కిందకి నెడ్తూ డోర్ చప్పుడైతే తలెత్త చూశాను.

ఎదురుగా...

నాకు వెంటనే గుర్తుకు రాలేదు. పాత జ్ఞాపకం! ఆ తర్వాత ఆమెవరో నెమ్మదిగా గుర్తొస్తుండగా ఆశ్చర్యంతో ''మీరూ...నువ్వా?'' అన్న మాటలు అప్రయత్నంగా నా నోటి నుంచి వచ్చాయి.

నా ముఖంలో మార్పులు గమనిస్తూ ఆమె కూడా ఫ్లాష్‌బ్యాక్‌లోకి కొంచెం కొంచెం వెళ్తూ 'మీరూ...?' అంటూ ఆగిపోయింది.

''నేనే రజనీ! గౌతమ్‌ని'' అన్నాను ఉత్సాహంగా.

కాసేపటికి గుర్తు పట్టింది.

''ఓ గౌతమబుద్ధా! ఎన్నాళ్లకెన్నాళ్లకి దర్శనమిచ్చావ్ మహాశయా? ఎలా వున్నావ్? ఏం చేస్తున్నావ్? ఇప్పుడెక్కడుంటున్నావ్?'' కాలేజీ రోజులన్నీ పూర్తిగా జ్ఞాపకం వచ్చాయనుకుంటాను... వరుసగా ప్రశ్నల వర్షం కురిపించింది.

''బాగానే ఉన్నాను. హైదరాబాద్‌లోనే ఉద్యోగం. రెండేళ్లక్రితం ఇక్కడే జాబ్ వచ్చింది. ఇంతకీ నువ్వేంటి ఇక్కడ...ఇలా?'' అన్నాను.

''కాకినాడ వెళ్తున్నాను. నాన్నగారు రమ్మని లెటర్ వ్రాసారు.''

''అద్సరే. డిగ్రీ తర్వాత ఇదే కలవడం. ఎక్కడున్నావు, ఏం చేస్తున్నావు?''

''ఏవుందీ...డిగ్రీ పూర్తయ్యాక మా నాన్నగారికి వైజాగ్ ట్రాన్స్‌ఫర్ అయింది. ఆ తర్వాత మూడేళ్లకి, అంటే క్రితం సంవత్సరమే రెణ్ణెల్ల తేడాతో నాన్నగారు రిటైర్ కావడం, నాకు హైదరాబాద్‌లో జాబ్ రావడం జరిగాయి. ఇక్కడే హైదరాబాద్‌లో మా మా బాబాయిగారింట్లో వుంటున్నాను'' అంది కూర్చుంటూ.

ఆమె మరీ అంత దగ్గరగా కూర్చునేసరికి ఒక్కసారిగా గుండెలో చిన్న అలజడి రేగినట్లయింది. నాకు తెలీకుండానే ఇబ్బందిగా కదిలాను. అది గమనించినట్లుందామె.

''ఏం మహానుభావా! తమరేమీ మారినట్లు లేరు. ఇంకా అలాగే గౌతమబుద్ధుడిలాగే వున్నారు'' అంది నవ్వుతూ.

''ఇదిగో ఇప్పుడు కూడా నువ్వలా అనడం ఏం బాలేదు రజనీ!''

''ఎలా అనడం?''

''గౌతమబుద్ధాని!''

''మరి కాదా ఏమిటి?''

అంది పక్కున నవ్వేస్తూ.

కథల్లో, నవలల్లో వ్రాస్తుంటారు 'గుండెలో కోటి వీణలు మ్రోగాయి అని' అంటే ఏమిటో ఆమె నవ్వుతుంటే అర్థమయ్యింది నాకు.

రజనీ, నేనూ విజయవాడలో ఒకే కాలేజీలో డిగ్రీ చదివాం.

రజనీ చాలా చలాకీ అమ్మాయి. క్లాసులోని అమ్మాయిలందర్నీ తనే లీడ్ చేసేది. ప్రతి విష

యంలోనూ అమ్మాయిల తరఫు నుండి తనే రిప్రజెంట్ చేసేది. పైగా చక్కటి అందం. అంతేకాదు, చదువులో కూడా బెస్ట్. ఫస్ట్‌ర్యాంక్ నాదయితే నా తర్వాతి రాంక్ తనదే. క్లాసులో అందరికంటే కూడా నాకు రజని అంటే చాలా ఇష్టం. అమ్మాయిల్తో మాట్లాడ్డానికే ధైర్యం చాలని నాకు రజనితో మాట్లాడాలనీ, ఆమెతో స్నేహం చేయాలనీ, ఎంతో ఇదిగా వుండేది. కానీ సిగ్గూ, బిడియం నన్ను ఆపేసేవి. నాలోని ఈ లక్షణాలవల్లే కాబోలు క్లాసులోని అమ్మాయిలు నాకు 'గౌతమబుద్ధుడు'అన్న నిక్‌నేమ్ పెట్టారు. అయితే వీలు దొరికినప్పుడల్లా రజనివైపు దొంగచూపులు చూస్తూ మనసులోనే తృప్తి పడేవాడ్ని. అది ప్రేమో, ఆరాధనో నాకు తెలీదుగానీ ఒక చక్కటి జ్ఞాపకంగా ఇప్పటికీ నా మది గదిలో పదిలంగా ఉంది.

''హలో...ఏ లోకంలో వున్నావ్?''

గట్టిగా విన్పించిన రజని మాటలకి ఉలిక్కిపడి ఆలోచనల్లోంచి తేరుకుని ''ఏమిటి?'' అన్నాడు తడబడుతూ.

''ఆ అద్దం, దువ్వెన ఇలా ఇస్తావా?''

'ఏ అద్దం?'' అర్థం కాలేదు నాకు.

''హూ...నీకు చెప్పడం కంటే నేనే తీసుకోవడం మేలు'' అంటూ బెర్త్‌పై నాకు ఇటుపక్కన వున్న అద్దం, దువ్వెన, కాటుక తనే వంగి తీసుకుంది. ఆమె అలా నామీదుగా వంగినప్పుడు ఆమె వక్షస్థలం బరువుగా నా తొడలకి తగలడంతో ఒక్కసారిగా నా ఒళ్లు ఝల్లుమంది. ఉన్నట్టుండి నరాల్లో రక్తం స్పీడందుకుంది.

''ఊ...చెప్పు...ఏంటి విశేషాలు? పెళ్లి చేసుకున్నావా? మీ ఆవిడ గురించేంటి? తనూ జాబ్ చేస్తుందా? లేక హౌస్‌వైఫా?'' అంది తల దువ్వుకుంటూ.

''ఇంకా నయం. పిల్లలెంతమంది అనడిగావ్ కాదు'' అన్నాను నవ్వుతూ.

''అంటే... ఇంకా పెళ్లి చేసుకోలేదా?''

''ఊహూ...'

''వెరీనైస్. నువ్వూ నా బాపతేనన్నమాట.''

''అంటే...''

## A జోక్స్

### విడాకులు

''పోయిన్నెల్లోనే కదయ్యా నీ భార్యకీ నీకూ విడాకులిప్పించాను. మళ్లీ విడాకులంటూ వచ్చావేంటీ?'' ఆశ్చర్యంగా అడిగాడు లాయరు.

''నాకిపుడు విడాకులు కావాల్సింది నా రెండో భార్యతో సార్''

★★★

### అదీ విషయం!

''మీ ఆవిడకీ మీకూ విడాకులిప్పించాలా? దేనికి?'' అడిగాడు లాయరు.

''మా ఆవిడకి మొన్న మగపిల్లాడు జన్మించాడు'' జుట్టు పీక్కుంటూ చెప్పాడు జగన్నాథం.

''అయితే?''

''అయితే అంటారేంటండీ బాబూ! మాకు పెళ్లయి నాలుగు నెలలే అయింది''

★★★

### కారణం

''మా పెళ్లయింది మొదలు ఇంతవరకు ఏ రాత్రీ మావారు నన్ను కంటి నిండుగా నిద్రపోనివ్వలేదే'' చెప్పింది సరళ.

''వావ్! అయితే మీ వారు అంత రసికులన్న మాట''

''గాడిద గుడ్డు. నా మొహానికి అంత అదృష్టమా? నాకు నిద్రపట్టంది ఆయనగారి గురక వల్ల''

-సుజీవన (వారాసిగూడ)

''...ఇంకా లేదు.''

రజని చిరుసిగ్గుతో అన్న ఆ మాట నా మనసులో ఎక్కడో ఆనందపు చిరుజల్లు కురిపించింది. ఎందుకో ఇంతకు ముందుకంటే నా హృదయం మరికాస్త తేలికగా అనిపిస్తోందిప్పుడు.

''అయితే మరి పెళ్లెప్పుడు చేసుకుంటున్నావు?'' అంది వెంట్రుకలన్నీ వదులుగా వదిలి చివర్న ముడివేసి కళ్లకు కాటుక దిద్దుకుంటూ.

''ఏమో తెలీదు. ఇంకా పెళ్లికూతురి అన్వేషణలో వున్నాను. మరి నీ విషయమేంటి?''

''నేను అంతే!''

''అంటే?''

# పవిత్రమైన ఫ్యాషన్..రుద్రాక్ష!

ఇదివరలో రుద్రాక్షలను స్వాములూ, ఋషులూ, వృద్ధులు మాత్రమే ధరించి దైవప్రార్థనలు చేసేవారు. అదే రుద్రాక్షను ఇప్పుడు ఓ అందమైన అలంకరణ వస్తువుగా అందరూ ధరిస్తూ ఉండడం చిత్రంగా ఉంటుంది! ప్రాచీన గ్రంథాల్లో వ్రాసిన ప్రకారం రుద్ర, అక్షల కలయిక రుద్రాక్ష. ఇందుకు అర్థం-శివుడు మరియు నేత్రం. ఇది శివుని కళ్లకు ఆనందాన్ని కలిగిస్తుంది. కనుక రుద్రాక్ష అయినది.

అతి ప్రాచీన కాలంలో చిత్రించబడిన అనేక వర్ణచిత్రాల్లో శివుడు రుద్రాక్ష మాలను ధరించినట్లుగా రమ్యంగా చిత్రించబడింది. ఈ చెట్టుకు శాస్త్రీయ నామం 'ఇలా కో కార్పాస్ గనీట్రస్ రోటెక్స్' ఇవి నేపాల్‌లో, ఇండోనేషియా (జావా) భారతదేశంలో విరివిగా లభిస్తాయి! మనదేశంలో మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, పశ్చిమబెంగాల్లో నాణ్యమైన రుద్రాక్షలు లభ్యమవుతాయి. ప్రతీ సంవత్సరం ఈ చెట్లకు జూన్, జూలై నెలల్లో ఇవి కాస్తాయి. నవంబర్, డిసెంబర్ నెలల్లో మాత్రమే రుద్రాక్షలు విడిగి విప్పారుతాయి!

రుద్రాక్ష ఫలంలో ఉండే గింజ తినడానికి పనికిరాదు. ధరించడానికి మాత్రమే వినియోగపడుతుంది. ప్రతీ రుద్రాక్షకూ అనేక రకాల గీతలు, ముఖాలు ఉంటాయి. ఈ ముఖాలు 1 నుంచి 14 వరకూ ఉండి ఆకర్షణీయంగా ఏదో వింత అనుభూతిని కలిగిస్తాయి. 1 నుంచి 5 ముఖాలు ఉన్న రుద్రాక్షలను ఏకముఖి, ద్విముఖి, చతుర్ముఖి, పంచముఖి అని పిలుస్తున్నారు. ఏకముఖి రుద్రాక్షలు అపురూపమైనవి! ఇవి లభించడం బహు అరుదు! వీటిల్లో శరీరాన్ని సేదదీర్చే శక్తి ఉంది. మార్కెట్లో అమ్మబడే రుద్రాక్షలు పంచముఖి, బహుముఖి. ఇవి సామాన్యమైనవి. రుద్రాక్షలలో ఖరీదైనవి 30 రూపాయల నుంచీ 3 వేల రూపాయల వరకూ ఉంటాయి. ఆరోగ్య సాధనాలు ఇవి. వీటిల్లో కార్బన్, హైడ్రోజన్, నైట్రోజన్, ఆక్సిజన్‌లు మిళితమై ఉంది. శరీరానికి మేలు చేస్తాయి. పెద్ద సైజుల్లో



ఉండే అసలైన రుద్రాక్షలో మరింత శక్తి ఇమిడి ఉంటుంది. అందువల్లనే స్త్రీ, పురుషులు తమకంఠాల చుట్టూ గుత్తంగా ధరిస్తారు. ఇందిరాగాంధీ కూడా నయనానందకరమైన రుద్రాక్ష మాలను ఎల్లప్పుడూ ధరించే వారు.

వీటిని ధరించడం వలన మానసికంగా ప్రశాంతత చేకూరుతుంది. ఒక రాగితీగతో రుద్రాక్షలను కంఠసీమలో ధరించడం మంచిది! ఇది హృదయంతో సంబంధాన్ని ఏర్పరచుకొని, రక్తప్రసారాన్ని చక్కదిద్దుతుంది! రుద్రాక్షమాలను చూపుడువేలు, బొటనవేలు, మధ్య తిప్పుతూ ఉండడం వలన మేలు జరుగుతుంది. ఇందువలన మన మెదడుకు ఉత్తేజం కలిగి, జ్ఞాపకశక్తి పెరిగి, చక్కటి నిద్ర పడుతుంది! ఇందువల్లనే ఎందరో స్త్రీ, పురుషులు దైవాన్ని ప్రార్థిస్తూ, రుద్రాక్షమాలను వ్రేళ్లతో తిప్పుతూ ఉంటారు.

ఇది నిరాడంబరంగా, గుండ్రంగా ఉండి, విచిత్రమైన ఆకృతిలో ఉండడం వలన, చూడగానే ఏదో వింత అనుభూతి కలిగించి, అందర్నీ ఆకర్షిస్తోంది! రుద్రాక్ష పవిత్రత, అందం, ఆకర్షణ ఎప్పటికీ స్త్రీ,పురుషులను అలరిస్తూనే వుంటుంది!

-కొడిమెల శ్రీరామమూర్తి

''నాన్నగారు సంబంధాలు చూస్తున్నారు. కొన్ని నాకు నచ్చట్లేదు. కొందరికి నేను నచ్చట్లేదు.''


''అదేంటి? నీలాంటి అందగత్తెని ఇష్టపడని మగవాళ్లు కూడా ఉన్నారా?'' ఆశ్చర్యంగా అన్నాను.

గర్వంగా సిగ్గుపడింది రజని నా మాటలకి.

''ఆహా...నిజంగా నేనంత అందంగా వుంటానా?''

''అందులో సందేహమా?'' దృఢంగా అన్నాను.

ఈసారి సిగ్గుతో గర్వపడింది.




రజని తన అలంకార సామాగ్రి అంతా హేండ్‌బేగ్‌లో పడేస్తూ-

''నువ్వూ ఫ్రెషప్ అయ్యి రాకూడదూ...కబుర్లు చెప్పుకోవచ్చు'' అంటూ సోప్‌బాక్స్, టవల్ ఇచ్చింది. వాటినందుకుని టాయ్‌లెట్‌వైపు కదిలాను.

నా గురించి ఆలోచిస్తే నాకే ఆశ్చర్యంగా వుంది. ఒకప్పుడు రజనితో మాట్లాడడానికే భయపడే నేను ఈ రోజు ఆమె గురించీ, ఆమె అందం గురించీ ఇలాంటి మాటలు ఇంత ధైర్యంగా అనగలుగుతున్నాను? కాలం, వయసు, అనుభవం, ఉద్యోగరీత్యా పదిమంది మధ్య మెలగడం...ఇవన్నీ ఎలాంటి వాడికైనా ధైర్యాన్ని, చొరవనీ ఇస్తాయేమో!

నేను ఫ్రెషప్ అయి వచ్చేసరికల్లా బిస్కట్లూ, వాటర్‌బాటిలూ సిద్ధంగా వుంచింది. నేను పక్కన కూర్చున్నాక బిస్కెట్లు తింటూ కబుర్లలోకి దిగాం. ఒకటా రెండా ఎన్నో కబుర్లు.

రైలు ప్రయాణం ఇంత హాయిగా, ఇంత సరదాగా నాకెప్పుడూ సాగలేదు. నేను తనతో మాట్లాడుతూనే ఉన్నాను. కానీ నా మనసు మాత్రం రజనినే గమనిస్తోంది.

కిటికీలోంచి రివ్వున వీచే గాలి వదులుగా వున్న ఆమె వెంట్రుకల్ని మాటిమాటికీ నెట్టేస్తూ వుంటే అవి పరుగెత్తుకుంటూ వచ్చి ఆమె నున్నటి చెక్కిళ్లని సుతారంగా ముద్దు పెట్టుకుంటున్నాయి.


కాలేజీ రోజుల్లోకంటే రజని ఇప్పుడే మరింత అందంగా కన్పిస్తోంది. పరిణామ దశలో వున్న అప్పటి అందాలన్నీ పూర్ణత్వాన్ని సంతరించుకుని పరిమళాలు వెదజల్లుతున్నాయిప్పుడు. వాటిని ఆఘ్రాణించబోయే ఆ అదృష్టవంతుడెవరో!

కిటికీలోంచి వీచే గాలి దేహంలో చలి పుట్టిస్తుంటే ఆమె సాన్నిధ్యం నా గుండెలో వేడిని రగిలిస్తోంది.

''అబ్బా...చలేస్తోంది'' అంటూ కిటికీ మూయబోయింది. దాని బోల్టులు బిగుసుకుపోయి ఉండడంవల్ల ఆమెకి సాధ్యం కాలేదు.

''గౌతమ్! ఈ కిటికీ మూయవా?'' అంది.

తను లేచి ఇటుపక్కకి వస్తుందనుకున్నాను. కానీ లేవకుండానే కొంచెం వెనక్కి జరిగి కూర్చుంది. నేను ముందుకి వంగి కిటికీ మూయబోయాను. నాకు కూడా అంత సులభంగా సాధ్యం కాలేదు. అయితే కిటికీ మూసేందుకు ప్రయత్నిస్తున్నంతసేపూ నా కదలికలకి ఆమె స్తనభాగం నా భుజానికి మెత్తగా ఒత్తుకుంటూ గట్టిగా నొక్కుకుంటుంటే నా ఒళ్లంతా జివ్వుమంటూ కరెంట్ పాకింది.




నేను కిటికీ మూసి సరిగ్గా కూర్చుని రజని వంక ఓరగా చూసాను. తల వంచుకుని పెదవుల మధ్య సిగ్గుని అదిమిపెడుతూ తొలగిన పైటని సరి చేసుకుంటోంది.

ఆ తర్వాత చాలాసేపు ఎవరమూ మాట్లాడలేదు. మౌనమే మామధ్య రాజ్యమేలింది.

నాలో మాత్రమేకాదు, ఆమెలో సైతం ఏదో కదలిక మొదలైనట్టుంది. అప్పటిదాకా గడగడా మాట్లాడిన రజని మౌనంగా ఉండిపోయింది.

మనసులోని ఉద్వేగం, చుట్టూ వున్న ఏకాంతం 'త్వరపడు' అంటూ నన్ను తొందర పెడ్తున్నాయి.

''నిద్రొస్తోందా?'' నిశ్శబ్దాన్ని చీలుస్తూ అన్నాను ఏం మాట్లాడాలో తెలీక.

''రావట్లేదు. కానీ ఇప్పటికే పది దాటింది. పడుకుంటే మంచిదికదా! నేను పైబెర్త్ మీదకెళ్తాను'' అంటూ లేచి సూట్‌కేస్ లోంచి బెడ్‌షీట్, ఎయిర్‌పిల్లో బయటకు తీసింది.

కింది బెర్త్‌పై నిల్చుని పైబెర్త్‌మీద బెడ్‌షీట్ పరుస్తుండగా ఆమె నాభి దగ్గర పైట కొంగు గోపురంలా విచ్చుకుని కూర్చుని వున్న నా తలను కప్పేసింది. కళ్లు పైకెత్తి చూసిన నాకు బిగువైన బ్లౌజులో బిగించిపెట్టిన రెండు నిండయిన మధుభాండాలు కనిపించాయి.

ఇంతలో...

ట్రైన్ కుదుపుకి ఆమె చేతిపట్టు సడిలినట్టుంది.

అంతే!

నా రెండు చేతులూ అనాలోచితంగా ఆమెని బలంగా చుట్టేయడం జరిగిపోయాయి.

''నువ్వు గౌతమబుద్ధుడివనుకున్నాను. కానేకాదు'' అంది రజని నా కళ్లల్లోకి సూటిగా చూడ్డానికి సిగ్గుపడుతూ దూరంగా జరిగి కూర్చుని.

★★★

''రాజమండ్రికి ఏం పనిమీద వస్తున్నావ్?'' కిటికీలోంచి బయటకు చూస్తూ అడిగింది రజని.

ఇంకాసేపట్లో రాజమండ్రి స్టేషన్ వస్తుంది.

''పెళ్లిచూపులకి! మరి నువ్వెందుకు కాకినాడ వెళ్తున్నావ్?''

''నేనూ అందుకే. నన్ను చూడ్డానికి ఎవరో పెళ్లిచూపులకొస్తున్నారట. వెంటనే రమ్మని నాన్న ఉత్తరం వ్రాస్తేనూ!''

''ఎవరో ఆ అదృష్టవంతుడు?'' అసూయగానే అన్నాను.

రజని నవ్వుతూ ''ఎవరో సీతానగరం వాళ్లట. పెళ్లికొడుక్కి హైదరాబాద్‌లో ఏదో బాంక్‌లో ఉద్యోగమట!'' అంది.

ఒక్కసారిగా షాకయ్యాను ఆమె చెప్పింది విని.

రాజమండ్రి స్టేషన్ వచ్చింది. నేనేమైనా చెబుతానని ఆమె ఎదురుచూస్తోందని నాకు తెలుసు.

నేను కిందకి దిగి కిటికీ దగ్గరకొచ్చి ట్రైన్ కదిలేవరకూ వుండి రజనికి వీడ్కోలు చెప్పి నెమ్మదిగా వెనుదిరిగాను.

స్టేషన్‌లోని కేంటీన్‌లో కాఫీ తాగుతూ ఆలోచించాను.

ఆ తర్వాత ఓ నిర్ణయానికొచ్చాను.

పెళ్లిచూపులకెళ్లాలని హడావుడి పడుతుంటాడేమో బాబాయ్. వెళ్ళక్కర్లేదు. ఈ సంబంధం కుదిర్చేయమని చెప్పి ఆయన్ని ఆశ్చర్యంలో ముంచాలి.

ఆటో కదులుతూండగా సీటు వెనక్కి తలవాల్చి కళ్లు మూసుకుంటూ అనుకున్నాను- ఒకప్పటి నా కలలరాణికి ఇన్నాళ్ళూ నా కోసమేనన్నట్లు ఏ సంబంధమూ కుదర్లేదేమో అని.

పెళ్లిచూపులకి రావాల్సిన అబ్బాయిని నేనేనని తెలీగానే రజని ముఖం ఎలా వెలుగుతుందో అని.

★